## చిత్తూరు ఉపఎన్నిక

(మావిలేఖరి చే)

వారు శ్రీ ప్రకాశం గారితో కూడా పాల్గొన్నారు. వారు వారితో గల పాల్గొన్న కాలం అంతయును తెలిపారు. వారు వీరందరూ స్వతంత్ర ప్రచారం చేశారు" అని వివరించారు.

"ఉపఎన్నికల్లో కాంగ్రెస్ వారు నన్ను ఓడించాలట. కాంగ్రెస్ వారికి ఓటమి తప్పదనే భయంతోనే కమ్యూనిస్టులతో బహిరంగంగా చేతులు కలిపారు. అటువంటి కమ్యూనిస్టు గెలవగా, ఆ కమ్యూనిస్టును బహిరంగంగా అభినందించే కాంగ్రెస్ నాయకుని ఏమనాలి? వారి రాజనీతి ఎంత గొప్పదనాలి?" అని సమాధానం చెప్పారు.

"ఇటువంటి కాంగ్రెస్ నాయకులు నేను చిత్తూరునుంచి ఎన్నిక కావాలని ఒక ఆక్షేపణ ప్రకటించుకున్నారు. తీరా గుంటూరునుంచి అశోక్ ప్రసాద్ జైన్ గారు ఎన్నికవుతున్నారని విని ఆ ఆక్షేపణను మానుకొన్నారు. ఏమి యోగ్యత — చూడండి" అని కూడా వివరించారు శ్రీ రంగా.

తర్వాత 30 ఏండ్లుగా చిత్తూరు జిల్లాతో తనకుగల రాజకీయ సంబంధాలను, దేశసేవలను వివరించి 'మీకు సేవచేసే అవకాశం... కల్పించండి' అని ఆచార్య రంగా ప్రార్థించారు.

తొలి బహిరంగ సభతో పాటు స్వతంత్రపార్టీ కరపత్రాల విడుదల గోడలమీద ప్రచార నినాదాల వ్రాతలుకూడా ప్రారంభమైనవి.

ఈ సీటు నియోజకవర్గ పరిస్థితిని బట్టి మొత్తంమీద పోటీ తీవ్రంగా ఉంటుందనే ఊహించవచ్చు. కాని పోలైన ఉభయపక్షాలవారుకూడా పరిస్థితులు తమకు అనుకూలంగా ఉన్నవని చెప్పుకొంటున్నారు.

చిత్తూరునుంచి వెలువడే వార పత్రిక ఒకటి మొదటిపేజీలో ఉప ఎన్నికవార్తలు ప్రచురిస్తూ "కాంగ్రెస్ పరువు దక్కాలంటే ముఖ్యమంత్రి సంజీవరెడ్డి వెంటనే రంగంలోకి రావాలి" అని శీర్షిక పెట్టింది. అందును బట్టి కాంగ్రెస్ పరిస్థితి ఏమిటో స్థూలంగా అయినా బోధపడుతుంది.

ప్రస్తుతానికి కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ విశ్వనాథరెడ్డి పలమనేరు, మదనపల్లె, పుంగనూరు, తిరుపతి నియోజకవర్గాలలో కేంద్రీకరిస్తున్నట్లు తెలుస్తున్నది. ప్రతి గ్రామం దర్శించి ఓటర్లను స్వయంగా కలుసుకొని ఓట్లు అర్థిస్తున్నారు. చిత్తూరు ఉభయపక్షాలకు యీ 4 నియోజకవర్గాలు ఎక్కువగా కార్యరంగం కావచ్చు. కాని కాంగ్రెస్ గెలుపుకు యీ స్థానాలు అనుకూలంగా ఉన్నవి.

కమ్యూనిస్టులు యింతవరకు రాష్ట్ర కమిటీ తీర్మానం ప్రకారం కార్యరంగంలో దిగిన సూచనలుకాని దిగే సూచనలుకాని కనిపించడంలేదు.

మదనపల్లె నియోజకవర్గంలో శ్రీ విశ్వనాథరెడ్డి అన్న శ్రీ నాగిరెడ్డి గారు ప్రచారం సాగిస్తున్నారట. కాని అందువల్ల కాంగ్రెస్ అభ్యర్థికి లాభం కన్నా నష్టం ఎక్కువ అని ఒకవదంతి.

ప్రకాశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య గారు మొదలో తొలిసారిగా చిత్తూరుజిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో అన్న మాటలయివి: "తోస్తాజిల్లాల కాంగ్రెస్ వారు 1952 లో చేసిన తప్పులను 10 ఏండ్లతర్వాత యిప్పుడు రాయలసీమ కాంగ్రెస్ వారు చేస్తున్నారు."

చిత్తూరు ఉప ఎన్నికలో ఆ యిం టి తప్పులను ఎంతవరకు నివారిస్తారో చూడవలసివున్నది.

## పంచాంగం

### ఆశ్లేషకార్తె

ఆగష్టు 3 తేది శుక్రవారం ఉదయం గం. 9-43 నిముషములకు ఆశ్లేషకార్తె ప్రవేశము.

### ముహూర్తములు లేవు

ఆషాఢ మాసము ముహూర్త రోజులు లేవు.

### తిథులు

| | | |
|---|---|---|
| 28 శని | ద్వాదశి | సా. 5-14వరకు |
| 29 ఆది | త్రయోదశి | సా. 4-34 ,, |
| 30 సోమ | చతుర్దశి | సా. 4-20 ,, |
| 31 మంగళ | అమావాస్య | సా. 4-47 ,, |
| 1 బుధ | శ్రావణ శుద్ధపాడ్యమి | సా. 5-42 ,, |
| 2 గురు | విదియ | రా. 7-00 ,, |
| 3 శుక్ర | తదియ | రా. 8-24 ,, |

—దివ్యాగజ్ఞ వెంకటేశ్వరశాస్త్రి.

## హైదరాబాదులేఖ

(మావిలేఖరి చే)

"మాతృశక్తి" కి అవకాశం యివ్వవలసిందనే విషయాన్ని సూచన ప్రాయంగా అచ్చెన్నగారు తమ యీ రాజీనామా ప్రతిపాదన రూపంగా సూచిస్తున్నారు. అలోక్యంగా వెలి బుచ్చకుండానే

రాష్ట్ర నాయకత్వానికి. అందువల్లనే శ్రీ అచ్చెన్నగారు తమ యీ రాజీనామా ప్రతిపాదన ఒక పచ్చివెలక్కాయ అయింది. సరిగ్గా యీ సమయంలోనే చిత్తూరు లోక్ సభ ఉప ఎన్నిక వచ్చిపడినందున, ఈ సమస్యను ప్రస్తుతానికి కట్టిపెట్టి, పార్టీ పరువు, ప్రతిష్ఠలకు అగ్నిపరీక్షగా వచ్చిపడిందని, అందరూ ఒక్కటిగా ఆచార్య రంగాను గెలిపించేందుకై, కృషిచేయవలసిన కార్యవర్గం సూచించింది.

ఈ వెలతోటల వ్యవహారం తర్వాత, నింపాదిగా పార్టీవ్యవస్థమపునర్నిర్మించే విషయం, ఆచార్యరంగాగారి సమక్షంలో ఆలోచించుకోవచ్చునని అభిప్రాయంతో తాత్కాలికంగా, ఈ రాజీనామా సమస్య వాయిదాపడినట్లుంది.

నెల్లూరుజిల్లా హోటల్ యజమానులకు

# గొప్ప సదవకాశం

**20-7-62 మొ॥ 10-1-63 వరకు**

**హోటలు కాఫీపొడి ప్రతి 400 గ్రాముల ప్యాకెట్టులో ఒక నిర్మలా గిఫ్ట్ కూపను వుంచబడును.**

175 కూపన్లు యిచ్చినవారికి 1 గాద్రేజ్ ఫోల్డింగ్ స్టీలు కుర్చీ.
340 కూపన్లు యిచ్చినవారికి 2 గాద్రేజ్ ఫోల్డింగు స్టీలు కుర్చీలు.
500 కూపన్లు యిచ్చినవారికి 3 గాద్రేజ్ ఫోల్డింగు స్టీలు కుర్చీలు.
650 కూపన్లు యిచ్చినవారికి 4 గాద్రేజ్ ఫోల్డింగు స్టీలు కుర్చీలు.
750 కూపన్లు యిచ్చినవారికి 5 గాద్రేజ్ ఫోల్డింగు స్టీలు కుర్చీలు.
ఆ పైన ప్రతి 150 కూపన్లకు ఒక కుర్చీచొప్పున ఇవ్వబడును.

**ఈ ప్రైజులన్నీ 14-1-63 నుండి 20-1-63 వరకు కూపన్లు యిచ్చి తీసుకొనిపోవలెను.**

## నిర్మలా కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

## నెల్లూరు పెద్దాసుపత్రిలో 50 అదనపు పడకలు

నెల్లూరు పెద్దాసుపత్రిలోని పడకల సంఖ్య మరో 50కి పెంచేందుకు ప్రభుత్వము పూనుకున్నదని ఉపెంట్లలో ఆరోగ్యశాఖమంత్రి శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్ గారు ప్రకటించారు. ప్రస్తుతము ఆసుపత్రిలో 180 పడకలున్నవి.

## కనిగిరి ఉపాధ్యాయులకు జీతాలులేవు

నెల్లూరుజిల్లా కనిగిరిసమితిలోని ప్రాథమికపాఠశాల ఉపాధ్యాయులకు జూన్ నెల జీతాలు ఇప్పటివరకు యివ్వలేదని; జిల్లాపరిషత్ నుండి అలాటుమెంటు రాకుండడమే దీనికికారణమని; ఉపాధ్యాయులు చాలకష్టపడుతున్నారని మండలకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నంగయ్య వ్రాస్తున్నారు.

## ట్రేడ్‌మార్కు హెచ్చరిక నోటీసు

KRISHNA BRAND
KODAVALURU NELLORE (DT)

(రిజిష్టరు నెం 183044 రు)

ఇందుమూలముగా, ఇందుకు సంబంధించిన వారికెల్ల తెలియజేయడమేమనగా:- పై బ్రాండ్, ఇండియా ప్రభుత్వ ట్రేడ్ మార్కు రిజిస్ట్రేషన్ ఆఫీసులో నాపేర రిజిష్టరు కాబడినదియు, పైట్రేడ్ మార్కు ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రములలో నేను విక్రయించు బియ్యపుబస్తాలకు సంబంధించినదై వున్నదనియు, పైదాని మాదిరిగా ఎవరు ఉపయోగించినను, చట్ట ప్రకారం చర్య తీసుకొనబడుననియు హెచ్చరించడమైనది.

**దూడల రంగయ్య,**
ప్రొప్రయిటర్ : శ్రీ రామకృష్ణా రైస్ ఫ్యాక్టరీ.
కొడవలూరు - (నెల్లూరుజిల్లా)




"SAVINGS" ACCOUNT 3% INTEREST

"FIXED DEPOSIT" 5½% INTEREST

**START SAVING RIGHT NOW AT ANY ONE OF OUR 78 BRANCHES.**

**THE CANARA BANKING CORPORATION Ltd.,**

Regd. Office: UDIPI, (Eastd: 1906) Admn. Office. MANGALORE.

Edited Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170 Thipparajuvari Street, Nellore.